ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో చాలా సంవత్సరాలుగా నలుగుతున్న సమస్య. 6 నుండి 10 తరగతుల వరకు నిర్వహించ బడుతున్న ఉన్నత పాఠశాలల్లో ఉన్న విపత్కర పరిస్థితుల గురించి విశ్లేషణ చేసుకుందాం.

**ఫిజికల్ సైన్స్ టీచర్ల అర్హతలు**

**2008 డి.ఎస్.సి. నోటిఫికేషన్ నందు ఫిజికల్ సైన్స్ టీచర్ల అర్హతలు :**

**School Assistant (Physical Sciences)** :- A Bachelors Degree with Physics and Chemistry as optional subjects or one of the two as main and the other as subsidiary/ancillary Subject and a B.Ed. Degree with Physical Science / Physics / Chemistry as a methodology subject.

**2012 డి.ఎస్.సి. నోటిఫికేషన్ నందు ఫిజికల్ సైన్స్ టీచర్ల అర్హతలు :**

**School Assistant (Physical Sciences)** :- Must posses a Bachelors Degree with at least two of the following subjects as optional subjects: Physics / Applied Physics / Engineering Physics & Instrumentation/ and Chemistry / Applied Chemistry / Industrial Chemistry / Pharmaceutical Chemistry / Medicinal Chemistry / Bio-Chemistry / Geology or either Physics / its allied subjects or Chemistry / its allied subjects as one of the main subject and other as subsidiary / ancillary subject and B.Ed. degree with Physical Science / Physics / Chemistry / Science as a methodology subject.

**2015 డి.ఎస్.సి. నోటిఫికేషన్ నందు ఫిజికల్ సైన్స్ అర్హతలు :**

**School Assistant (Physical Sciences)** :- Must posses a Bachelors Degree with at least two of the following subjects as optional subjects: Physics / Applied Physics / Engineering Physics & Instrumentation and Chemistry / Applied Chemistry / Industrial Chemistry / Pharmaceutical Chemistry / Medicinal Chemistry / Bio-Chemistry / Geology or either Physics / its allied subjects or Chemistry / its allied subjects as one of the main subject and other as subsidiary / ancillary subject and B.Ed. degree with Physical Science / Physics / Chemistry / Science as a methodology subject.

అర్హతల అంశాలను పరిశీలిస్తే రిక్రూట్‌మెంట్ రోజున నుండి కూడా ఫిజికల్ సైన్స్ టీచర్ 8, 9, 10 తరగతుల ఫిజికల్ సైన్స్ బోధించుటకు నియమించబడిన వ్యక్తి అని గమనించాలి.

**ఫిజికల్ సైన్స్ టీచర్ గణితమును బోధించుట ఏ విధంగా సమంజసము?**
**ఏ సబ్జెక్టుకు న్యాయం చేయాలి?**

ఒక సందేహం. గణిత టీచర్లు గణితం చెప్పడానికి ఎందుకు ఫీలవుతున్నారో ? అర్థం కావడం లేదు. స్కూల్ అసిస్టెంట్ గణితం టీచర్లు 6 నుండి 10 తరగతుల గణితం బోధించడానికి ఉద్దేశింపబడినవారా?! లేదా 8, 9, 10 తరగతులకు కేవలం 3 తరగతుల గణితం కోసం మాత్రమే ఉద్దేశింపబడినవారా?! ఒక వేళ అదే నిజమనుకుంటే ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత టీచరును ఎందుకు కేటాయించాలి.

గమనించదగిన మరో విషయం ఏమిటంటే ఫిజికల్ సైన్స్ టీచర్లుగా ఉన్న వారిలో గతంలో ప్రమోషన్ పొందడం ద్వారా ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా మారిన వారు కొందరు ఉన్నారు. వారికి ఇంటర్ మీడియట్‌లో గానీ డిగ్రీ నందు గానీ బి,ఇ.డి. నందు గానీ గణితం ఒక సబ్జెక్టుగా ఉండదు. వారు ప్రస్తుతం ఫిజికల్ సైన్స్ తో పాటుగా గణితం బోధించడానికి, పైగా 30 దాటిన పీరియడ్లను బోధించడానికి చాలా శ్రమను ఓర్చి కష్టపడుతున్నారు.

అందునా పాఠ్య పుస్తకాలు మారినాయి. సిలబస్ బాగా మారిపోయింది. సైన్స్ రంగంలో ముఖ్యంగా ప్రయోగాలు, ప్రాజెక్టు పనులు, కృత్యాధార బోధనకు ప్రాధాన్యత ఇవ్వబడినది.

8, 9, 10 తరగతుల ఫిజికల్ సైన్స్‌కు 5 పీరియడ్లకు తోడుగా ఒక ప్రయోగశాల పీరియడ్ కేటాయించడంజరిగినది. పైగా విలువల విద్య, పని విద్య, కంప్యూటర్ విద్య మొదలైన అదనపు పీరియడ్లను ఉపాధ్యాయులకు కేటాయించడంలో భాగంగా ఉపాధ్యాయుల వర్క్ లోడ్ 32 గా ఇటీవల సవరించడం జరిగినది.

విద్యా హక్కు చట్టం ప్రకారం ఫిజికల్ సైన్స్ టీచర్ ఫిజికల్ సైన్స్ ను మాత్రమే బోధించాలి. అతని రిక్రూట్‌మెంటుకు అర్హత ఫిజిక్స్ లేదా కెమిస్ట్రీ లేదా తత్సంబంధ విద్యా విషయాలే తప్ప గణితం అతని అర్హతగా ఉండవలసిన అవసరం లేదు. ఉదాహరణకు డిగ్రీ నందు గణితం లేకుండా ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ చదివి ఉండవచ్చు. అలాంటి వారు గణితం బోధించుటకు అనర్హులు. అదే విధంగా బి.యిడి. నందు ఫిజికల్ సైన్స్ తో పాటుగా గణితం మెథడాలజీగా లేకుండా తెలుగును గానీ లేదా ఇంగ్లీషును గానీ మెథడాలజీగా చేసి యుండవచ్చును. అలాంటి వారు గణిత బోధనను ఏ విధంగా చేయడానికి అర్హులౌతారు.

గణితం చదివిన వారే గణిత బోధనకు నిరాకరిస్తే, గణితం చదవినా లేదా చదవకున్నప్పటికీ ఫిజికల్ సైన్స్ టీచర్ గణితం బోధించాలనడం ఎంత వరకు న్యాయం? ఏ విధంగా సమంజసం?

ఇంకా ముఖ్య విషయం ఏమిటంటే, సైన్స్ టీచర్ సైన్స్ ప్రదర్శనలు, సైన్స్ కాంగ్రెస్, ఇన్‌స్పైర్ ప్రదర్శన మొదలగు కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావలయును. ఇలాంటివి మిగిలిన విషయ టీచర్లకు లేవు. కనుక శ్రమ, కాలం, పీరియడ్లు కలిసివస్తాయి. మరికొన్నిపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిలబస్‌ను డిసెంబర్ నెల లోపే పూర్తి చేయమని ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నసందర్భాలు కూడా ఉన్నాయి. ఫిబ్రవరి వరకూ చెప్పవలసిన పాఠ్యాంశాలను డిసెంబర్ లోపు పూర్తి చేయాలంటే, అదనపు పీరియడ్లు అవసరం. ఇంకా ప్రయోగాలు, ప్రాజెక్టులు, ..... కొరకు ఇప్పుడు కేటాయించిన పీరియడ్లు సరిపోవు.

అ) వర్క్ లోడ్‌ను కేటాయించేటపుడు సమాంతర సెక్షన్స్ గురించి ఆలోచించాలి.

ఆ) ఫిజికల్ సైన్స్ టీచర్ కు 8-9-10 తరగతుల ఫిజికల్ సైన్స్ 6 పీరియడ్ల చొప్పున మరియు ప్రయోగాలకు 2 పీరియడ్లు మొత్తం 24 పీరియడ్లు. మరియు 6-7 తరగతుల సైన్స్ 4 పీరియడ్ల చొప్పున మరియు ప్రయోగాలకు 2 పీరియడ్లు మొత్తం 12 పీరియడ్లు. మొత్తం 36 పీరియడ్లు అయినా కేటాయించాలి.

ఇ) ఎగ్జామ్స్ నందు 7 సబ్జెక్ట్‌లకు 7 ఎగ్జామ్స్ మాత్రమే నిర్వహించేలా మార్పులు చేయించి, ఫిజికల్ సైన్స్ ను వంద మార్కుల ఎగ్జామ్ గా మార్చడం.

ఒక్క విషయం ఆలోచిద్దాం.
ఫిజికల్ సైన్స్ టీచర్‌కు గణిత మెథడాలజీ ఉందని ఆలోచిస్తున్నారే తప్ప, గణిత టీచర్‌కు ఫిజికల్ సైన్స్ మెథడాలజీ ఉందని ఎప్పుడైనా ఆలోచించ కలిగిందా!

ఇంటర్మీడియట్ లో ఎం.పి.సి. గానీ లేదా బై.పి.సి. గానీ ఏదీ తీసుకున్నా ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ తప్పనిసరి అనీ, దానికి పాఠశాల స్థాయిలో ప్రాధాన్యత కల్పించాలని ఎందుకు గుర్తించటం లేదు.

దయచేసి మా ఆవేదనను అర్థం చేసుకోండి. తప్పులుంటే మన్నించగలరు.

ధన్యవాదములు.

ఇట్లు
భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు.